విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

11-2-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 161

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## అమెరికా వాణిజ్య ఒప్పందం
# భారత్‌కు దెబ్బ

మన వ్యవసాయాన్ని ముంచేయడం ఖాయం

వస్త్ర పరిశ్రమకు కూడా కోలుకోలేని నష్టం

ఎక్స్ వేదికగా మల్లికార్జున ఖర్గే విమర్శలు

2లో



తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

# నేడే మున్సి'పోల్'

116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్

భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత

మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా



# ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య

ఘటనకు కాంగ్రెస్ కారణమని మండిపడ్డ బిజెపి...

పార్లమెంటులో ప్రస్తావించిన కిషన్ రెడ్డి, లక్ష్మణ్

డిజిపి ఆఫీస్ ముట్టడికి బిజెపి శ్రేణుల యత్నంతో ఉద్రిక్తత

**హైదరాబాద్, ( ప్రభాత సూర్య):** ఎన్నికల ప్రచారం ప్రశాంతంగా ముగిసి..ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ ఆరోవార్డు నుంచి పోటీ చేస్తున్నఎరుకలి మహాదేవప్ ఆత్మహత్య సంచలనం కలిగించింది. ఇందుకు నిరసనగా బిజెపి భగ్గుమంది. ప్రత్యర్థుల వేధింపుల వల్లనే మహదేవప్ప ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించింది. సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ కిడ్నాప్‌లకు, బెదరింపులకు పాల్పడిందని ఆరోపిస్తూ...నిరసనగా హైదరాబాద్ డీజీపీ కార్యాలయ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ కార్యాలయం ముందు భారీగా పోలీసులు భారీగా మోహరించారు. ఇకపోతే లోక్‌సభలో

2లో

# కోదండరామ్‌కు చాన్స్ దక్కేనా?

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికిగ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సుప్రీంకోర్టు

- కొత్త నియామకాలకు గత ఉత్తర్వులు
- అడ్డు కాబోవన్న సర్వోన్నత న్యాయస్థానం
- మళ్లీ పరిశీలనకు కోదండరామ్ పేరు
- రెండో సీటు మంత్రి అజరుద్దీన్‌కు ఖాయం?

తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ కోటాలో తిరిగి కొత్తగా ఎమ్మెల్సీలను నామినేట్ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ అంశంపై మళ్లీ చర్చ మొదలైంది. గతంలో గవర్నర్ కోటాలోనే ఎమ్మెల్సీగా నియమితుడై.. కోర్టు ఆదేశంతో పదవి కోల్పోయిన తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ కు మళ్లీ అవకాశం దక్కుతుందా? లేదా? అని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారం బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటి నుంచి నలుగుతోంది. ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఇద్దరు నాయకుల పేర్లను సిఫారసు చేయగా.. అప్పటి గవర్నర్ ఈ నియామకాలను తొక్కిపెట్టారు. దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణల పేర్లను గవర్నర్ కోటాలో మండలికి పంపించేందుకు కేసీఆర్ ప్రయత్నించగా..

ప్రభాత సూర్య, తెలంగాణ బ్యూరో )





# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఆపడం సరికాదు

వారికి బకాయిలు వెంటనే చెల్లించండి

సిఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ

2లో



# అర్జున్ టెండూల్కర్ వివాహం

కుటుంబంతో కలసి ప్రధానిని ఆహ్వానించిన సచిన్

రాష్ట్రపతి, రాహుల్, అమిత్ షాలకు కూడా ఆహ్వానం


# వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వండి

కమ్యూనిటీ ఫార్మింగ్‌కు నిధులు విడుదల చేయాలి

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్‌కు సిఎం చంద్రబాబు వినతి

**న్యూఢిల్లీ, ( ప్రభాత సూర్య):** దిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు.

2లో



## అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

చోద్యం చూస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

బాబుకు గురు దక్షిణ సమర్పిస్తున్నట్లుగా ఉంది

మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు

# సొమ్ములు మావి... గొప్పలు మీవా.?

తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే...



# సిద్ది పేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

హరీష్, రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో

మరోమారు విమర్శలు గుప్పించిన కవిత

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** కేవలం సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం ఏమిటని, హరీష్ రావు, సిఎం రేవంత్ మధ్య ఉన్న బంధం ఏమిటో చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ బూతుల వర్షం ఆగిపోవడం

2లో



## సొమ్ములు మావి... గొప్పలు మీవా.?

- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు
- అది తెలంగాణ ప్రజల సొమ్ము
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
- కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే.
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో

# కోదండరామ్‌కు చాన్స్ దక్కేనా?



(మొదటి పేజీ తరువాయి)

నాటి గవర్నర్ తమిళిసై ఈ అభ్యర్థనలను తిరస్కరించారు. నాటి బీఆర్ఎస్ సర్కారుతో గవర్నర్ కు ఏర్పడిన విభేదాలే ఆమె ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణాలయ్యాయి. అయితే ఆ అభ్యర్థనలు అలా పెండింగ్ లో ఉండగానే.. 2023లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలై.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం.. ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్టు అమిర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సిఫారసు చేసింది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ ల నియామకాలను రద్దు చేస్తూ 2025 ఆగస్టులో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయితే తుది తీర్పునకు లోబడి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలను ఎంపిక చేయొచ్చని తెలిపింది.

**కొత్తగా నియమించుకోవచ్చు..**

ఎమ్మెల్సీల నియామకాలకు సంబంధించి కేసు విచారణ ముందుకు సాగకపోవడంతో.. ఏదో ఒకటి తేల్చాలని కోరుతూ అమీర్ అలీఖాన్ ప్రత్యేక పిటిషన్ వేశారు. దీనిపై తాజాగా విచారణజరిపిన సుప్రీంకోర్టు.. కొత్తగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలను ఎంపిక చేసుకునేందుకు గతంలో ఇచ్చిన ఉత్తర్వులు ఎలాంటి అడ్డంకీ కాబోవని తేల్చి చెప్పింది. ఇదే సమయంలో రాష్ట్ర మంత్రివర్గం సిఫారసు చేసిన అభ్యర్థులను గవర్నర్ ఆమోదించవచ్చని స్పష్టం చేసింది. దీంతో ఇప్పుడు ఇద్దరు అభ్యర్థులను శాసనమండలికి పంపించే అవకాశం రేవంత్ రెడ్డి సర్కారుకు ఏర్పడింది. అయితే.. ఇప్పటికే అజారుద్దీన్ ను మంత్రివర్గంలోకి తీసుకున్నందున.. ఒక సీటును కచ్చితంగా ఆయనకు ఇవ్వాలన్న ప్రతిపాదన ఉంటుందన్న చర్చ సాగుతోం ది. మరోసీటుకు ప్రొఫెసర్ కోదండరామ్‌ను మళ్లీ ఎంపిక చేసే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే కోదండరామ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకితోడు.. ఉద్యమకారులను గత సర్కారు అవమానించిందన్న వాదనను కాంగ్రెస్ పార్టీ వినిపిస్తోంది.

**అమీర్ అలాఖాన్ కు మొండిచెయ్యే?**

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా గతంలో నామినేట్ అయిన అమీర్ అలీఖాన్ కు ఈసారి కాంగ్రెస్ మొండిచెయ్యే చూపించే అవకాశం కనిపిస్తోంది. గతంలో కోదండరామ్ తోపాటు అమీర్ ను మండలికి పంపిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ, సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ నిర్ణయం రద్దయింది. అయితే దీనిపై సుప్రీం కోర్టులో ఇప్పటిదాకా అమీర్ అలీఖానే పోరాడుతూ వచ్చారు. ఇప్పుడు ప్రభుత్వానికి అనుకూలంగా కోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో ఎమ్మెల్సీ పదవిపై ఆయనలో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ, మంత్రి పదవి చేపట్టిన అజరుద్దీన్ ఆరు నెలల్లోగా తప్పనిసరిగా ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో ప్రస్తుతానికి అమీర్ అలీఖాన్ ను పక్కన పెటి.. అజరుద్దీన్ ను ఎమ్మెల్సీ చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చూడాల్సి ఉంది.

## అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని..సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది. దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని హరీష్ రావు ప్రశ్నించారు. 28 జనవరి నాడు తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది.వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్‌సీ రాసిన లేఖలో ఉంది. 28న లేఖ రాసిండు, 31న ఈఎన్‌సీ రిటైర్ అయ్యారు.ఈఎన్‌సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు.లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్‌సీ పోస్టు నింపలేదు.వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది.బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు.వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు.

## వ్యవసాయ రంగానికి ఊతం ఇవ్వండి

**న్యూఢిల్లీ,( ప్రభాత సూర్య):** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్‌ను విస్తరించడానికి నిధులు విడుదల చేయాలని కోరారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించడం వల్ల అందించే ప్రోత్సాహకాలను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.216 కోట్లు ఇవ్వాలని కోరారు. 2024-25లో సాగులో రసాయనాల వినియోగం 2.28 శాతం మేర తగ్గించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ సాగును ప్రోత్సహిస్తున్నామని.. ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులు 8 లక్షల హెక్టార్లలో సేంద్రియ సాగుకు మొగ్గు చూపుతూ సమ్మతి తెలిపారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి సాగు అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్ల మేర సాయం చేయాలని కోరారు. కోకోనట్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు, కర్ణాటక తరహాలో మోడ్రన్ టెండర్ కోకోనట్ మార్కెట్ల ఏర్పాటు, కొబ్బరి రైతులకు అధునాతన పద్ధతులపై శిక్షణ, నర్సరీల విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో మఖానా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కొల్లేరు సరస్సు ప్రాంతంలో 50వేల ఎకరాల్లో మఖానా సాగుకు అనుకూల వాతావరణం ఉందని, అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఆపడం సరికాదు

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బకాయిలు చెల్లించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. 'సీఎం గారూ... మీకు మానవత్వం ఉందా?' అని ప్రశ్నించారు. విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకుండా మానసిక వేదనకు గురి చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. రిటైర్డ్ అయ్యి రెండేళ్లయినా.. వారి బకాయిలను ఇంకా చెల్లించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 61 మంది విశ్రాంత ఉద్యోగులు తనువు చాలించారని.. వారి చావులకు ఎవరు బాధ్యులని లేఖలో ప్రస్తావించారు.

### అమెరికా వాణిజ్య ఒప్పందం

## భారత్‌కు దెబ్బ

**న్యూఢిల్లీ,( ప్రభాత సూర్య):** భారత్ అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, రైతులు, పశువులు, వస్త్ర రంగాన్ని బలహీనపరుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని ఆయన ప్రజా సంబంధాల ద్రోహంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 9న విడుదలైన వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ఫిబ్రవరి 6న భారత్- అమెరికా సంయుక్త ప్రకటనలో చేర్చని షరతులను వెల్లడించిందని ఖర్గే ఎత్తిచూపారు. రష్యా చమురు నిలిపివేయడానికి భారత్ నిబద్ధతను ప్రదర్శించడం వల్లే అదనంగా 25 శాతం సుంకాల్ని తొలగించినట్లు అమెరికా ప్రకటన పేర్కొంది. ఇది భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ÷ారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కేంద్రాన్ని అడిగినప్పుడు రష్యా చమురును నిలిపివేస్తున్నట్లు తమకు చెప్పలేదని ఖర్గే అన్నారు. అయితే ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా ట్వీట్ ద్వారా ప్రకటించాడు. రష్యన్ ఫెడరేషన్ చమురు కొనుగోలును నిలిపివేయడానికి భారతదేశ నిబద్ధతను అదనపు 25 శాతం సుంకాన్ని తొలగించడానికి ఒక షరతుగా జాబితా చేసినట్లు వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ స్పష్టంగా చెప్పింది. దీన్నిబట్టి చూస్తే భారతదేశ సార్వభౌమత్వాన్ని హరించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరించింది ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఒప్పందం వల్ల భారతదేశ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. పప్పుధాన్యాలు, జన్యుపరంగా మార్పు చేసిన (జిఎం) ఫీడ్, ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు) అంటే మొక్కజొన్న, సోయాబీన్స్.. ఇక పశుగ్రాసం కోసం ఎర్రజొన్నలను కూడా అమెరికా నుంచి దిగుమతి చేసుకునేటట్టు సైలెంట్‌గా ఇందులో చేర్చారని ఖర్గే ఆరోపించారు. దీని ఫలితం రెండు కోట్ల రైతులు, పశువుల పెంపకందారులు నష్టోపోవచ్చని ఖర్గే హెచ్చరించారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా.. ఒక ప్రభుత్వం మన వ్యవసాయాన్ని విదేశీ వస్తువులకు తలుపులు పూర్తిగా తెరిచింది.

## నేడే మున్సి'పోల్'

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు.

## ఎన్నికలకు ఒకరోజు ముందు అనూహ్య ఘటన

కిషన్ రెడ్డి, రాజ్యసభలో డాక్టర్ లక్ష్మణ్ ఈ అంశాన్ని లేవనెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి బెదరింపులకు పాల్పడుతున్నారని, ప్రత్యర్థులు భయంతో వణికేలా చేస్తున్నారని రాజ్యసభలో లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని లోక్‌సభలో కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇక హైదరాబాద్‌లో డిజిపి ఆఫీస్ ముందు బిజెపి ఆందోళనకు దిగింది. మహదేవప్ప మృతితో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి డీజీపీ ఆఫీసు దగ్గర ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ డీజీపీ ఆఫీసు ముట్టడికి యత్నించింది. దీంతో లక్డీకపూల్ లోని డీజీపీ ఆఫీసు దగ్గరకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. డీజీపీ కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లేందుకు యత్నించారు. బారికేడ్లు దూకేందుకు యత్నించారు.దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పలువురు బీజేపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వాహనాల్లో తరలించారు. పలవురిని అరెస్ట్ చేశారు. ÷ాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనుండగా.. మక్తల్ మున్సిపాలిటీలో 6 వార్డ్ బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. మహదేవప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల వేధింపులతోనే మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారిందని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు. డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024-25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ' అని మంత్రి వివరించారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్యం÷-ర దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రిగారు స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా,

## అర్జున్ టెండూల్కర్ వివాహం

**న్యూఢిల్లీ,( ప్రభాత సూర్య):** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ పెళ్లికి కుటుంబంతో కలసి ప్రధానిని కలసి ఆహ్వానం అందించారు. తన స్నేహితురాలు సానియా చందోక్‌ను అతడు వివాహం చేసుకోబోతున్నాడు. మార్చి 5న ముంబైలో వీరి పెళ్లి జరగనుంది. ఈ నేపథ్యంలో సచిన్ తన కుటుంబంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మంగళవారం కలిశారు. అర్జున్ టెండూల్కర్-సానియా చందోక్ వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను సచిన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హోంమంత్రి అమిత్ షా, విపక్ష నేత రాహుల్‌ను కూడా కలసి ఆహ్వానాలను అందచేశారు. ఈ భేటీలో అర్జున్‌తో పాటు సచిన్ భార్య అంజలి, కుమార్తె సారా కూడా పాల్గొన్నారు. ముంబైకి చెందిన వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే సానియా. ఆమె కూడా వ్యాపారవేత్తే. ముంబైలో మిస్టర్ పాస్ పెట్ స్పా సంస్థను నడుపుతోంది. చాలా ఏళ్ల నుంచి సచిన్ కుమార్తె సారాతో సానియాకు అనుబంధం ఉంది.

## సిద్దిపేటకే నిధులు విడుదలలో ఆంతర్యం

సంతోషంగా ఉందని కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చూశాక.. పార్టీ గుర్తులు లేకుండా ఎన్నికలు జరిగితే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో మంచినీరు, పారిశుధ్యం లోపిస్తోందని, ఈ అంశాలపై ఎన్నికల ప్రచారంలో చర్చ జరగలేదని ఆమె వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. కేవలం సిద్ధిపేట మున్సిపాలిటీకి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని.. హరీష్ రావు, ముఖ్యమంత్రికి మధ్య ఏముందో అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టించకుండా.. ఆస్తులను అమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే బడ్జెట్‌లో అన్ని వర్గాలకూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 50 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ చేయలేదని వెల్లడించారు. రుణమాఫీపై చర్చకు తాము సిద్ధమని.. సచివాలయాలనికి రమ్మంటారా.. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు రమ్మంటారా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా నిజాలు చెప్పాలన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు జాగృతి తరపున వినతి పత్రం అందిస్తామని కవిత తెలిపారు. లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా 12వ తేదీన బంద్‌కు జాగృతి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ఈ క్రమంలోనే ఎంఐఎం పార్టీ పొద్దు తిరుగుడు పువ్వులా.. ఎవరు అధికారంలో ఉంటే వారి వెంట ఉంటుందని సెటైర్లు వేశారు.




# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మిర్యాలగూడ ఫిబ్రవరి 10:-( ప్రభాత సూర్య): మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది పూర్తి అప్రమత్తతో పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు.మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో మునిసిపల్ ఎన్నికల డిఆర్సిలో పోలీస్ అధికారుల, సిబ్బంది సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొని, మున్సిపల్ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ఎన్నికల సమయంలో చట్టవ్యవస్థ పరిరక్షణే ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని, ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేలా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేపడుతుందన్నారు.పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజున సున్నిత ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అనుమానాస్పద వ్యక్తులు, గుంపులపై కఠిన నిఘా పెట్టాలని, అక్రమ మద్యం, నగదు, ఇతర ప్రలోభాలకు సంబంధించిన చర్యలను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలన్నారు.పోలింగ్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారిలో విశ్వాసం కలిగించే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి చిన్న సంఘటన జరిగినా ఆలస్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయి లో సహకరిస్తుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో అదనపు ఎస్పీ ఎం.రమేష్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఇన్స్పెక్టర్లు లు నాగభూషణరావు, జె.సోమ నర్సయ్య, పిఎన్డి.ప్రసాద్, ఎస్ఐలు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 12న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**భువనగిరి, ఫిబ్రవరి 10(ప్రభాత సూర్య):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశవ్యాపిత " సార్వత్రిక సమ్మె " లో వ్యవసాయ కార్మికులు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా కోరినారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మె కేవలం ఒక నిరసన కాదని ఇది ప్రజల బతుకుల కోసం మోదీ విధానాలపై ప్రజా తిరుగుబాటని తెలిపారు. ప్రధానంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కొత్త ఉపాధి చట్టం విబి - జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు -2025 రద్దు చేయాలని, నూతన జాతీయ విత్తన చట్టాన్ని రద్దు చేయాలని, ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్.డి.ఐ ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరించరాదని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని పర్మినెంట్ చేయాలని, ఉపాధి హామీ పనిని సంవత్సరానికి 200 రోజులకు పెంచి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలనే డిమాండ్స్ సాధన కోసం ఈ సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. ఇది కేవలం ఉపాధి కోసం పోరాటం కాదని, ప్రజాస్వామ్యం కోసం, దేశ భవిష్యత్తు కోస మని ఈ సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలి నర్సింహ పిలుపునిచ్చారు.

# రుద్రారం 23వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి యాదయ్య ప్రభంజనం

## ప్రజల ఆదరణతోనే గెలుపు

**23 వ వార్డు కాంగ్రెస్ అడ్డా అంటున్న అభిమానులు.**



**పటాన్చెరు ఫిబ్రవరి 10 ప్రభాత సూర్య:** మండలం లోని రుద్రారం 23వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి యాదయ్య ప్రచారంలో ప్రభంజనం సృష్టిస్తున్నారు. ప్రజల ఆదరణతోనే తన గెలుపు సాధ్యమవుతుందని, 23 వ వార్డు కాంగ్రెస్ అడ్డా పార్టీ కార్యకర్తలు అభిమానులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉప సర్పంచ్ గా పనిచేసిన యాదయ్య గ్రామానికి మెరుగైన అభివృద్ధి సాధించి, ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించడంతో ఆయన విజయం తధ్యమని అభిమానుల ఖరాకండిగా చెప్తున్నారు. గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలను సైతం చేపట్టిన యాదయ్య ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీని, తనను దీవించాలని కోరుతున్నారు. రేవంత్ రెడ్డి పరిపాలన ప్రజాదరణ ప్రభుత్వంగా గుర్తింపు పొందిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు దీవిస్తున్నారని ఈ సందర్భంగా యాదయ్య తెలిపారు. తాను కౌన్సిలర్ గా ఎన్నికైన తర్వాత తన వార్డులో మెరుగైన అభివృద్ధి సాధించి ప్రజలకు నమ్మకమైన నాయకునిగా పని చేస్తానన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి తనదైన పాత్ర పోషిస్తానని యాదయ్య తెలిపారు. కాగా రుద్రారంలో నీలం మధుతో పాటు కాట శ్రీనివాస్ గౌడ్ విస్తృత ప్రచారం నిర్వహించడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని పార్టీ కార్యకర్తలు హర్షధ్వానాలు వెలిబుచ్చారు. రేవంత్ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి దీవించాలని, మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి ప్రత్యర్థులకు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రచారంలో చెప్తున్నారు.



# రాచకొండ పర్యాటక ఉత్సవాల, శివరాత్రి బ్రహ్మోత్సవాల



## వాల్ పోస్టర్లు కడపత్రాల ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 10(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం రాచకొండ పర్యాటక ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలు భాగంగా వాల్ పోస్టర్లు,కడపత్రాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాచకొండ పర్యాటక ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలకు,భక్తులకు విజ్ఞప్తి చేశారు. రాచప్ప కార్యవర్గం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ,రాచప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సురపల్లి వెంకటేశం,(ఎమ్మెల్యే)భీమనపల్లి గాలయ,కడారు అంజిరెడ్డి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మందుగుల బాలకృష్ణ,ఏదుల వెంకట్ రెడ్డి,పత్రికా విలేఖరి చిలువేరు వీరేశం,కొత్త బాలరాజ్ గౌడ్,ఉప్పల వెంకటేశం,సింగం కృష్ణ,ఏపూరి సతీష్,మోగుదాల సత్తయ్య,శిఖలమెట్ల వెంకటేశం,బా కారం గణేష్,బద్దుల మురళి యాదవ్,పాలకూర్ల స్వామి,ఏపూరి గోపాల్, రత్తిపెల్లి యాదయ్య,గోపాల్,రవి,పెద్దగోని కృష్ణ,రాపర్తి పెంటయ్య,రాసమల్ల వీరేష్,పెద్దగోని గిరి,గునిగంటి రాజు,అర్షద్, సాదిక్,వడ్డేపల్లి శివప్రసాద్,చిలువేరు అంజయ్య,వీరమల్ల కృష్ణయ్య,గ్రామ ప్రజలు, భక్తులు,తదితరులు,పాల్గొన్నారు.




# సఖి మహిళా మండలి సోదరీమణుల నిరసన ప్రదర్శన

**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి ):** హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద సఖీ సోదరిమణులు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది.బీహార్ రాష్ట్రంలో వికాస్ మహతోష్ అనే దుర్మార్గుడు అభం శుభం తెలియని చిన్నారిని అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన కు నిరసనగా హైదరాబాద్ సఖి సోదరిమణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది భారతదేశంలో బాల బాలికలపై అత్యాచారాలు మానభంగాలు యాసిడ్ దాడులు మహిళలపై అత్యాచారాలు హత్యలు చేయడం వంటి దుర్మార్గమైన పనులు చేస్తున్న నరహంతకులను పబ్లిక్ లో ఉరితీయాలని హైదరాబాద్ సఖి మహిళా మండలి డిమాండ్ చేస్తున్నది.భారత పార్లమెంట్లో పబ్లిక్ లో ఉరి తీసే చట్టాలను తీసుకురావాలని అందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మహిళలపై దాడి చేయాలన్నా మానభంగాలు చేయాలన్నా హత్యలు చేయాలన్నా గజగజ వనికి పోవాలని అటువంటి బలమైన చట్టాలను పార్లమెంట్లో తీసుకురావాలని హైదరాబాద్ సఖి మహిళా మండలి డిమాండ్ చేస్తున్నది

భారతదేశంలో స్త్రీలకు స్వేచ్ఛ లేదు. భారతదేశంలో స్త్రీ ఒంటరిగా తిరిగే స్వాతంత్రం రాలేదు. ఒంటరిగా వెళ్లిన మహిళ లేదా బాలిక తిరిగి వచ్చేదాకా నమ్మకము లేని దుర్భర దారిద్రేస్థితిలో మనం జీవిస్తున్నాం. సమాజం తలదించుకోవలసిన పరిస్థితి మహిళలపై బాలికలపై అత్యాచారాలు చేస్తూ మానభంగాలు చేస్తూ మహిళలను కిరాతకంగా చంపి వేస్తున్న దుర్మార్గులను నడిరోడ్డులో ఉరి తీసే చట్టాలను పార్లమెంట్లో అమలు చేయాలని హైదరాబాద్ సఖి మహిళా మండలి డిమాండ్ చేస్తున్నది.ఈ కార్యక్రమంలో సఖి మహిళా మండలి సోదరీమణులు కడారి అన్నపూర్ణ యాదవ్ ఎం సంగీత పట్నాల సావిత్రి రజిత లక్ష్మి అనిశెట్టి లక్ష్మీ యాదవ్ బత్తుల వరలక్ష్మి యాదవ్ పిట్ట కడప రాణి వనిత అనసూయ మంజుల లక్ష్మి పుణ్య ఉదయ తదితర సోదరీమణులు పాల్గొన్నారు.

# 12న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు

## యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతి ఉపాధ్యక్షులు సైదమ్మ



**మిర్యాలగూడ ఫిబ్రవరి 10:- (ప్రభాత సూర్య):** సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటయు పాల్గొంటుందని యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, ఉపాధ్యక్షులు ఇంద్రపల్లి సైదమ్మ మంగళవారం విలేఖరులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ పథకాలను రద్దు చేయాలని, నిర్వీర్యం చేసే ఆలోచన విరమించాలని వారు ఆరోపించారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు ఇబ్బంది కర 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. అన్ని ట్రేడ్ యూనియన్లు పిలుపునిచ్చాయని సమ్మెలో టీచర్లు, హెల్పర్లు పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రషీద, సభ్యులు ప్రమీల, రజిత, అరుణ, ఉన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మాదాపూర్ ఎస్. ఐ. వినయ్...




**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వినయ్ మంగళవారం నాడు అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కాడు. ఒక కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థకు సంబంధించిన ఆర్థిక వివాదంలో బాధితుడిపై నమోదైన కేసుకు సంబంధించి 35(3) నోటీసు జారీ చేయాలంటే రూ.లక్ష లంచం ఇవ్వాలని ఎస్ఐ డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితుడు అంత మొత్తం చెల్లించలేనని విన్నవించడంతో రెండు విడతలుగా ఇవ్వాలని సూచించి, తొలి విడతగా రూ.50వేలు తీసుకోవడానికి ఒప్పందం కుదిరిందన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ ఆనంద్ నేతృత్వంలోని బృందం మాదాపూర్ పీఎస్ పరిధిలో ఎస్ఐ వినయ్ లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు ధృవీకరించగా, ఎస్ఐని అదుపులోకి తీసుకుని రిమాండ్ నిమిత్తం ఏసీబీ ప్రత్యేక కోర్టుకు తరలించనున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

# మున్సిపల్ పోలింగ్ ప్రక్రియను
# ప్రశాంతంగా నిర్వహించాలి







## పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ

## ఎన్నికల ఏర్పాట్లు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**చౌటుప్పల్.ఫిబ్రవరి 10. ప్రభాత సూర్య :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11 న జరిగే పోలింగ్ ప్రక్రియ ని సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు అన్నారు.. మంగళవారం చౌటుప్పల్, పోచంపల్లి లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బంది కి ఎన్నికల సామాగ్రి పంపిణి నిమిత్తం మెటీరియల్ పంపిణి ప్రక్రియను , భోజనం,ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి తగుసూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, త్రాగునీరు, లంచ్, డిన్నర్ వంటి ఏర్పాట్లు బాగుండాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు చేర్చుట గాను ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని, బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో సరిచూసుకోని సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. పకడ్బందీగా పోలింగ్ జరగాలన్నారు. దానికి అనుగుణంగా జిల్లాలోని 6 మున్సిపాలిటీలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.పోలింగ్ సిబ్బంది కూడా పోలింగ్ కేంద్రానికి సంబందించి అన్ని సామగ్రిని ఇక్కడే పరిశీలించి జాగ్రతగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలి అన్నారు.రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియని ప్రారంభించాలని అధికారులకు సూచించారు. సోమవారం రాత్రి పోలింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు.ఓటర్ లు కూడా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా మన జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు చేయాలన్నారు.ప్రతీ పోలింగ్ స్టేషన్ లో జరుగుతున్న పోలింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని, ఏమైనా సమస్య లు గమనిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, తాహసీల్దార్ వీరబాయి, మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి, మండల విద్యాధికారి గురువారావు, అధికారులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




## మిర్యాలగూడ మున్సిపాలిటీ 48 వార్డు లకు 114 పోలింగ్ కేంద్రాలు

### శాంతియుత వాతావరణంలో సమన్వయంతో పోలింగ్ నిర్వహించాలి

### సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ ఫిబ్రవరి 10:- (ప్రభాత సూర్య) :** మునిసిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ 48 వార్డుల 144 పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తున్న ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అథర్ పోలింగ్ ఆఫీసర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో సమన్వయంతో పోలింగ్ నిర్వహించాలని ఆయన కోరారు. పోలింగ్ కేంద్రంలో ఎవరితోనూ వాగ్వివాదానికి దిగ వద్దని ఆయన హితవు చేశారు. ఎవరైనా ఏమైనా సృష్టించిడానికి యత్నస్తే చట్టపర చర్యలు తీసుకునేందుకు పోలిస్ యంత్రాంగముంటుందని ఆయన అన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు 93,020ఓటర్లకు 144 పోలింగ్ కేంద్రాలు, పిఓ 144, ఎపిఓలు 144, అదర్ పోలింగ్ ఆఫీసర్స్ 432మంది, రిజర్వులో 58 మందిని నియమించామని కమీషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఎంపిడిఓలు ఎం. శేషగిరిశర్మ, వంశీధర్, మాస్టర్ ట్రైనర్స్ బాలు, జి. కోటయ్యలున్నారు.

## ఘనంగా క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

### మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 10(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రిపోర్టర్లు,తదితరులు, పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా దోమల నివారణకు రసాయనాలు పిచికారి ..

### ప్రజలు అనారోగ్యం పాలు అయితే బాధ్యత ఎవరిది ..

### బీజేపీ నేత గణేష్ ముదిరాజ్..



**మియాపూర్ ప్రభాత సూర్య :** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను మంచిగా చేసుకోవడం కోసం మేమున్నా మంటూ ముందుకు వస్తున్న కొందరు రాజకీయ నాయకులు దోమల నివారణకు రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.

ఇన్నాళ్ళు ప్రజల బాగోగులు పట్టించుకొని అవకాశవాదులు ఇప్పుడు మేమేదో ఉద్ధరిస్తామనే భ్రమలో రోజుకో పార్టీ నాయకుడు వచ్చి మక్త మహబూబ్ పేట్ లో దోమల మందు పేరుతో పలు రకాల రసాయనాలు పిచికారి చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ప్రజల బాగోగులు చూడాల్సిన మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనీ ప్రశ్నించారు. బయటి వ్యక్తులు నకిలీ రసాయనాలు పిచికారి చేస్తుంటే నిరోధించాల్సిన అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. బయట వ్యక్తులు పిచికారి చేసే రసాయనాల వల్ల ప్రజలకు ఏవైనా రోగాలు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటే బాధ్యులు ఎవరని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రక రకాల రసాయనాలు పిచికారి చేస్తుంటే ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందని, అధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు చేయాల్సిన పనులు ప్రయివేట్ వ్యక్తులు చేస్తుంటే చూస్తుంటారా, అధికారులకు బాధ్యత లేదా అని, వీటిపై విచారణ జరపాలని ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

## మహాత్మాగాంధీ జాతీయ అవార్డుల కార్యక్రమంలో సేవా పురస్కారం అందుకున్న వై.వి.రమణ ..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న పటాన్ చెరు పద్మ శాలి సంఘం జాయింట్ సెక్రటరీ , ప్రజా నాయకులు వై. వి. రమణ కు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను గుర్తించి వికలాంగుల రాష్ట్ర కమిటీ సభ్యులు వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.నాగులు అద్వర్యంలో సినీ గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న సమక్షంలో అవార్డు, ప్రశంసా పత్రం ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సినీ నటులు పసునూరి శ్రీనివాస్, కరింగీల కావ్య ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వి రమణ కమిటీ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.



## ఉన్నత విద్యలో మూల్యాంకనంపై ఎఫ్.డీ.పీ.

### ప్రధాన వక్తలుగా డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, డాక్టర్ శ్వేతా ముఖర్జీ

**పటాన్చెరు ఫిబ్రవరి 10 ప్రభాత సూర్య:** మండలం లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఉన్నత విద్యలో మూల్యాంకనం'పై రెండు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్.డీ.పీ)ని ఈనెల 13-14 తేదీలలో నిర్వహించనున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఇంటెన్సివ్, ఆచరణాత్మక కార్యశాలలో అన్ని విభాగాలలోని అధ్యాపకులను ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా ప్రభావవంతమైన, ఫలిత-ఆధారిత అంచనా పద్ధతులను రూపొందించడానికి, అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు.కృత్రిమ మేధస్సు (ఏఐ), హైబ్రిడ్ అభ్యాస వాతావరణాల సవాళ్లకు ప్రతిస్పందిస్తూ, ఈ కార్యక్రమం విమర్శనాత్మక ఆలోచన, వాస్తవికత, అర్థవంతమైన విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహించే ప్రామాణికమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అంచనా వ్యూహాలపై దృష్టి సారిస్తుందన్నారు. ఎఫ్.డీ.పీ. రూబ్రిక్ అభివృద్ధి, మూల్యాంకన రూపకల్పన, డిజిటల్ సాధనాల వాడకంపై ముఖాముఖి కార్యక్రమాల మేలు కలయికగా ఇది కొనసాగుతుందని తెలిపారు.బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాయంలోని సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ సుపర్ణ మజుందార్ కర్, బెంగళూరు ప్రాంగణంలోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్ ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ శ్వేతా ముఖర్జీ ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా వ్యవహరిస్తారన్నారు.ఈ రెండు రోజులు అధ్యాపక వికాస కార్యక్రమం ముగిసే సమయానికి, ఇందులో పాల్గొన్నవారంతా కోర్సు అభ్యాస ఫలితాలతో అనుసంధానించబడిన నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక, ప్రామాణికమైన మూల్యాంకనాలపై ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందుతారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత ...



**ఆలేరు ఫిబ్రవరి 10 ప్రభాత సూర్య.:** ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కట్కూరి నరసమ్మ కుటుంబాన్ని శాలివాహన (కుమ్మరి) సంఘం పరామర్శించి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు బియ్యాన్ని పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు సంఘం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని సంగం మండల అధ్యక్షులు సుధీర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ గంగదారి శ్రవణ్, శనిగరం హరీష్, జి సత్తయ్య పరమేష్ బాలస్వామి బిక్షపతి ఉపేందర్, రామస్వామి రాములు ఎల్లయ్య నరసయ్య ఇస్తారి స్వామి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్: జిల్లాలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలకు నేడు నిర్వహించనున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలో పోలింగ్ జరగనున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చొప్పదండి మున్సిపాలిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు.

ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు. చొప్పదండిలో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

## మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ అధికారి ఆర్డీఓ కృష్ణారెడ్డి...





**ఆలేరు ఫిబ్రవరి 10 ప్రభాత సూర్య.:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ సంబంధించి ఎన్నికల సామాగ్రి నీ పోలింగ్ కేంద్రాలకు తరలించే డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.మొత్తం 12 వార్డులకు గాను 40 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు.12 వార్డులకు 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.24 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసినట్లు మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డీఓ కృష్ణారెడ్డి తెలిపారు.సుమారు 70 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఒక పోలింగ్ స్టేషన్ కు ఒక ప్రొసీడింగ్ ఆఫీసర్,ఒక అసిస్టెంట్ ప్రొసిడింగ్ ఆఫీసర్,ఇద్దరు ఓపిఓ లను అలాగే ఇద్దరు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.24




పోలింగ్ కేంద్రాలకు 24 మంది మున్సిపల్ సిబ్బందిని ఫెసిలియేటర్లు గా ఏర్పాటు చేసి రెండు రోజులు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఉండేలా చూడడం జరుగుతుందని తెలిపారు.మొత్తం మున్సిపాలిటీ 4 జోనులు గా ఏర్పాటు చేసి ఒక్కొక్క జోనుకు ఒక జోనల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,ఒక్కొక్క జోనల్ ఆఫీసర్ దగ్గర రెండు బ్యాలెట్ బాక్సులు అదనంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భువనగిరి పట్టణంలోని దివ్య బాల స్కూల్ లో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ వి. ఆంజనేయులు, ఎంపీడీవో ఎం.సత్యాంజనేయ ప్రసాద్, పి .అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దూడల వెంకటేష్, ఎం. తిరుపతి రెడ్డి. కే. ఉమాశంకర్, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ ఇంకా కొనసాగుతోంది

**ఖమ్మం, ఫిబ్రవరి 10:** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఫోన్ ట్యాపింగ్ అంశం పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అధికార, ప్రతిపక్షాల మధ్య చిచ్చు రేపుతున్నాయి. తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇంకా ముగిసిపోలేదని, ప్రస్తుతం కూడా ట్యాపింగ్ కొనసాగుతోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతల వద్ద ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ పరికరాలు ఉన్నాయని, వాటి ద్వారా వారు ప్రస్తుత ప్రభుత్వ కార్యకలాపాలను, మంత్రుల కదలికలను నిఘా పెడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఇలాంటి చర్యలకు పాల్పడటం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.తనపై కూడా నిఘా కొనసాగుతోందని చెప్పడానికి మంత్రి పొంగులేటి ఒక ఉదాహరణను ప్రస్తావించారు. ఇటీవల తాను కొంతమంది కార్పొరేటర్లతో నిర్వహించిన అత్యంత రహస్యమైన కాన్ఫరెన్స్ కాల్‌ను కూడా ట్యాపింగ్ చేశారని ఆయన ఆరోపించారు. ఆ కాల్‌లో తాను ఏం మాట్లాడానో, ఎవరికి ఎలాంటి సూచనలు ఇచ్చానో ప్రతిపక్ష నేతలు విన్నారని, ఆడియో రికార్డింగ్‌లు కూడా వారి వద్ద ఉన్నాయని పొంగులేటి పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న తనకే రక్షణ లేకపోతే, సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.ఫోన్ ట్యాపింగ్ పరికరాలు గతంలో పోలీస్ అధికారుల అదుపులో ఉండేవని, కానీ ప్రభుత్వం మారాక వాటిని బీఆర్ఎస్ పెద్దలు తమ సొంత నివాసాలకు లేదా రహస్య ప్రాంతాలకు తరలించారని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు. సదరు పరికరాల ద్వారా ఇప్పటికీ సమాచారాన్ని సేకరిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ట్యాపింగ్ కేసులో ఇప్పటికే కొందరు అధికారులు జైలులో ఉన్నప్పటికీ, అసలు సూత్రధారులు బయటే ఉన్నారని, వారందరి జాతకాలు త్వరలోనే బయటపడతాయని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతను వాడుకుని ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న ట్యాపింగ్‌పై లోతైన విచారణ జరిపిస్తున్నామని, దీనికి బాధ్యులైన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఈ కేసులో కీలక మలుపులు చోటుచేసుకుంటాయని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

## మక్తల్ బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక రద్దు




మహబూబ్ నగర్, ఫిబ్రవరి 10: మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతి రాజకీయంగా దుమారం రేపుతోంది. సోమవారం రాత్రి మహదేవప్ప ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. బీజేపీ అభ్యర్థి ఆత్మహత్యతో మక్తల్ 6వ వార్డు ఎన్నిక రద్దు చేశారు. మహదేవప్ప మృతిపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనున్నాయి.మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మరణం ఆత్మహత్య కాదని, అది కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయ హత్య అని బండి సంజయ్ ఆరోపించారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు, అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ అరాచకాలను ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదని, తమ సహనాన్ని పిరికితనంగా భావించవద్దని హెచ్చరించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీని ప్రజలు రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుందని, ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు దగ్గరపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతి ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీజేపీ అభ్యర్థి చావుకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు. బీజేపీ నాయకత్వం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. బీజేపీ నేత మహదేవప్ప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఇప్పటికే బయలుదేరి వెళ్లారు.మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహదేవప్ప బలవన్మరణం కేవలం ఆత్మహత్య కాదని, కాంగ్రెస్ పార్టీ అహంకారపూరిత రాజకీయాలు, మాఫియా బెదిరింపుల వల్ల జరిగిన దారుణమని ఆయన ఆరోపించారు. స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి, ఆయన అనుచరుల వేధింపులు భరించలేకే మహదేవప్ప ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపణలు వస్తున్నాయని, అధికార మత్తులో కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## కొండాపూర్‌లో రూ.700 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

**హైదరాబాద్ ఫిబ్రవరి 10:** హైడ్రా హైదరాబాద్‌లో కబ్జాదారుల ఆట కట్టిస్తోంది. ఈ క్రమంలో కొండాపూర్ పరిధిలోని రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. నగరంలోని కొండాపూర్ ప్రాంతంలో అక్రమ కబ్జాకు గురైన భారీ విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను హైడ్రా అధికారులు విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి మదీనగూడకు వెళ్లే మార్గంలో హైడ్రా కీలక ఆపరేషన్ నిర్వహించింది. సుమారు ఏడు వందల కోట్ల విలువైన ఈ భూమిని కబ్జాదారుల నుంచి విడిపించి హైడ్రా స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి అప్పగించింది. స్థానిక జంగమోనికుంటకు సంబంధించిన 4 ఎకరాల భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించారు. ఆ నీటి కుంటను మట్టితో పూడ్చి ప్లాట్లుగా మార్చి విక్రయించడానికి సన్నద్ధమయ్యారు. ఈ అక్రమాలపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందడంతో, వారు కబ్జాదారులపై కేసులు నమోదు చేశారు. ప్రజల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఆ విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని కుంట చుట్టూ ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించారు. నగరంలోని ప్రధాన నాలాలపై ఉన్న ఆక్రమణలను తొలగించడం ద్వారా వర్షాకాలంలో నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టింది.ఇటీవల గండిపేట మండలం, నార్సింగ్ విలేజ్, అరుణోదయ హౌసింగ్ సొసైటీలోని పార్కును కబ్జాల చెర నుంచి హైడ్రా కాపాడింది. నార్సింగ్ చౌరస్తాలో 3 వేల గజాల పార్కు భూమిని హైడ్రా స్వాధీనం చేసుకుంది. ఆ భూమి విలువ రూ. 60 కోట్ల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు.హైదరాబాద్ నగరంలోని ప్రకృతి వనరులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యవస్థే హైడ్రా. జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులను రక్షించడం, చెరువులు, కుంటలు, నాలాలను కబ్జాల నుండి విముక్తి చేయడం, విపత్తు నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 'హైడ్రా'ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. గతంలో ఉన్న డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగానికి మరిన్ని అదనపు అధికారాలను కల్పిస్తూ హైడ్రా ద్వారా కబ్జాదారుల పని పడుతోంది. ముఖ్యంగా నగరం చుట్టూ ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్ (ఖీూ), బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించి, భవిష్యత్తులో వరద ముప్పును తగ్గించాలని అనేది దీని ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు, అత్యవసర సమయాల్లో విపత్తుల నుంచి నగర ప్రజలను కాపాడేందుకు హైడ్రాకు ప్రభుత్వం అధికారులు ఇచ్చింది.



## మంత్రి పొంగులేటి ని సన్మానించిన వల్లూరు పల్లి అజయ్ కుమార్

**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం నగరం ఎస్సార్ కన్వెన్షన్ లో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ 50వ డివిజన్ నాయకులు వల్లూరు పల్లి అజయ్ కుమార్ ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎలక్షన్లలో తెలంగాణలో అన్ని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని ఈ సందర్భంగా వారికి తెలియజేసినారు.

## కీసర శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### సీఎం రేవంత్ కు ఆహ్వానం అందించిన అధికారులు, అర్చకులు

హైదరాబాద్: కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న "కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు--2026" కు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆలయ అధికారులు, ఆర్చకులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి గారికి ఆశీర్వచనలు అందించారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై క్షుణ్ణ పరిశీలన

### శ్రీశైలం దేవస్థానంలో భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలు

**శ్రీశైలం:** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల మహా క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి విచ్చేయు లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం శ్రీశైలం దేవస్థానంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.దేవస్థానం ప్రారంభ ద్వారం నుండి భక్తుల క్యూ లైన్లు, క్యూ లైన్లలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, అల్పాహార పంపిణీ కేంద్రాలు, శానిటేషన్ ఏర్పాట్లు తదితర అంశాలను చివరి వరకు పరిశీలించి, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. శివ స్వాములు విశ్రాంతి తీసుకునే చంద్రావతి కళ్యాణ మండపాన్ని సందర్శించి అక్కడ కల్పించిన సదుపాయాలపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుడి వెలుపల ఉన్న క్యూ లైన్ల నుండి అమ్మవారి దర్శనం అనంతరం నిష్క్రమణ వరకు ఏర్పాటైన మార్గాలను తనిఖీ చేసి, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అల్పాహారం, త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భద్రత పరంగా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి భక్తుడిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రధాన ద్వారం నుండి దర్శనం అనంతరం నిష్క్రమణ మార్గాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ( డి ఎఫ్ ఎం డి లు) ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి తెలిపారు.

## మేడ్చల్ జిల్లాలో భూకంపం..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్, గాజులరామారం సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం, ఆదర్శనగర్ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం భూమి కంపించింది. కొన్ని సెకన్ల పాటు భూమి ఒక్కసారిగా షేక్ అవ్వడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో అర్థం కాక, ప్రజలు తమ ఇళ్ల నుంచి వీధుల్లోకి పరుగులు తీశారు. ముఖ్యంగా పాఠశాలల్లో ఉన్న చిన్నపిల్లలు తీవ్ర భయాందోళనల మధ్య తరగతి గదుల నుంచి బయటకు వచ్చారు. ఆ పరిధిలోని స్కూళ్లకు సెలవు ఇచ్చి, విద్యార్థులను ఇళ్లకు పంపించివేశారు.ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విద్యార్థులు భయంతో పాఠశాల మైదానంలోకి రావడం, స్థానికులు గుంపులుగా చేరి చర్చించుకోవడం ఆ వీడియోల్లో కనిపిస్తోంది. అయితే, ఇది నిజంగా భూకంపమా లేక స్థానికంగా ఉన్న మరేదైనా ఇతర కారణాల వల్ల ఈ కంపనాలు వచ్చాయా అన్నది ఇంకా స్పష్టం కాలేదు. దీనిపై భూభౌతిక శాస్త్రవేత్తలు (చీ+=× నిపుణులు), అధికారులు స్పందించాల్సి ఉంది.

## చివరి నిమిషంలో నోట్ల పంపిణీ

**హైదరాబాద్ ఫిబ్రవరి 10:** రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు .. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చాలా ఖరీదుగా మారాయి అనేది అర్థం అవుతోంది. పార్టీలు, అభ్యర్థులు అని తేడా లేకుండా.. డబ్బు, మద్యం, మాంసం, బహుమతులు, బంగారం, వెండిని ఓటర్లకు పంచుతూ.. వారిని ప్రసన్నం చేసుకుంటున్నారు. ఖరీదైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు.. ఎలాగైనా కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా గెలిచి.. ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు.మరీ ముఖ్యంగా హైదరాబాద్ నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న మున్సిపాలిటీల్లో ఓట్లను రాబట్టుకునేందుకు అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటుకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది.



# మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

## కాంగ్రెస్ చర్యలపై ఇసికి బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్, ప్రభాత సూర్య.:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కుతోందని భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని కలిసి, అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి కాంగ్రెస్ నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రచారం ముగిసినా.. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సురివి యాదయ్య గౌడ్, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి సదానంద్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఒక మంత్రి గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, ట్రెజరీ అధికారులు, నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని వారు మండిపడ్డారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. వన్ టౌన్ మరియు రూరల్ సీఐలు కాంగ్రెస్ నాయకులు పంచుతున్న మద్యం, డబ్బుకు రక్షణ కల్పిస్తూ..ప్రచారం చేసుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు పోలీసుల అండతో ప్రతిపక్ష పార్టీల ఓటర్లను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలకు అవకాశం లేకుండా చేస్తున్నారని కమిషన్‌కు వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల విధుల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులను వెంటనే బదిలీ చేయాలి. క్షేత్రస్థాయిలో వీడియో ఫుటేజీలను పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. సామాన్య ఓటరు భయం లేకుండా ఓటు వేసేలా తటస్థ వాతావరణాన్ని కల్పించాలని కోరారు.

# స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి లేదు

## మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ ఆవేదన

**మహబూబ్‌నగర్, ప్రభాత సూర్య.:** రాష్ట్రంలో సామాన్యులు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితి లేదు. అక్రమ సంపాదనే ధ్యేయంగా కొంతమంది పోలీసులు అధికార పార్టీకి సహకరిస్తూ బీఆర్ఎస్ నాయకులును వేధిస్తున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో అధికారులు పని చేయాల్సి ఉంటుంది కానీ,పోలీస్ డిపార్ట్‌మెంటే మొత్తం నడిపిస్తుందని ఆరోపించారు. పోలీసు శాఖ వ్యవహారం చూస్తే సిగ్గు అనిపిస్తుందన్నారు. ఎన్నికల రూల్స్ అందరికి ఒకేలా ఉండాలి. కానీ బీఆర్ఎస్ అభ్యర్థులకే రూల్స్ వర్తిస్తున్నాయని తెలిపారు. పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. సీఎం సొంత జిల్లాలోనే అరాచకాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డబ్బు, మద్యం పంపిణీకి పోలీసులే సహకరిస్తున్నారని ఆరోపించాఉ. ఎన్నికలే లేకుండా పోలీసులు అందరినీ విత్ డ్రా చేయిస్తే అయిపోయేదిగా! అని ఎద్దేవా చేశారు. ఎన్నికల అధికారులకు ఫోన్ చేస్తే మాకు సంబంధం లేదన్నట్టు ఉంటున్నారు. అందరూ అభ్యర్థులను సమానంగా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడగొట్టడానికి అందరూ ఏకమయ్యారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇవన్నీ నడవవని ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి. ఎన్నికల నియమాల ఉల్లంఘనపై అధికారుల పర్యవేక్షణ లేదు, చర్యలు లేవు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను వేధిస్తే ఎవరిని వదిలిపెట్టమని హెచ్చరించారు.



# మంత్రి నిబంధనల ఉల్లంఘన

**హైదరాబాద్, ప్రభాత సూర్య.:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు యథేచ్ఛగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నారు. అధికారం అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. తాజాగా జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా కాన్వాయ్‌తో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హల్‌చల్ చేశారు. దీంతో ఎన్నికల సంఘం మంత్రిపై కేసు నమోదు చేసింది. మరోవైపు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా గద్వాలపట్టణంలో మంగళవారం ఉదయం నుంచి వార్డుల్లో పర్యటించారు. అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో మీటింగ్ లు నిర్వహించారు.

# పిఎంజిఎస్‌వై నిధుల మంజూరుకు

## కేంద్రానికి ప్రతిపాదనలు పంపండి.. సిఎస్ కె. రామకృష్ణా రావు

**హైదరాబాద్, ప్రభాత సూర్య.:** ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన నాలుగవ దశలో భాగంగా రాష్ట్రంలో రోడ్ కనెక్టివిటి లేని 227 ఆవాసాల్లో 642 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేడు డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో పీ.ఎం.జి.ఎస్.వై 4 వ దశ పనుల మంజూరుకై పంపే ప్రతిపాదనలపై రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ లతోపాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో జంగమోని కుంటకు మోక్షం



## మట్టి నింపి ఆక్రమించిన భూమి స్వాధీనం

## హైడ్రా చర్యలతో స్థానికుల హర్షం

**హైదరాబాద్, ప్రభాత సూర్య.:** హైదరాబాద్ కొండాపూర్ ప్రాంతంలో ఉన్న జంగంకుంట ఆక్రమణలపై హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. సుమారు రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడుతూ.. అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టింది. శేరిలింగం పల్లి మున్సిపల్ కార్యాలయం- మదీనగూడ మార్గంలో జంగమోనికుంటకు సంబంధించిన 4 ఎకరాల భూమిని కబ్జాదారులు ఆక్రమించారు. సర్వే నెంబర్ 134 పరిధిలో ఉన్న జంగమోనికుంటను పూర్తిగా మాయం చేస్తూ.. ఆక్రమణదారులు మట్టితో నింపి చదును చేసినట్లు అధికారులు గుర్తించారు. జంగమోనికుంట చెరువును నాశనం చేసి భూమిని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి సిద్ధం చేసినట్లు హైడ్రా గుర్తించింది. ఈ అక్రమాలపై ఇప్పటికే రెవెన్యూ అధికారులు కబ్జాదారులపై కేసులు నమోదు చేశారు. హైడ్రా బృందం రెవెన్యూ అధికారులతో కలిసి జంగమోనికుంట వద్ద జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి, భూమి స్థితిగతులను పూర్తిగా పరిశీలించింది. అక్రమ కబ్జాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసుల సహకారంతో చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను హైడ్రా సిబ్బంది ప్రారంభించింది. భవిష్యత్తులో మళ్లీ ఎలాంటి ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, జల వనరులను రక్షించడమే లక్ష్యంగా హైడ్రాపై ప్రజల నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

# మహాదేవప్ప మృతి అత్యంత బాధాకరం

## మంత్రి బెదిరంపులే కారణమన్న రామచంద్ర రావు



**హైదరాబాద్ ప్రభాత సూర్య.:** మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య ఘటన తీవ్రంగా కలచివేసిందని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఇది అత్యంత భాధాకరమని.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మహదేవప్ప ఆత్మహత్యకు కాంగ్రెస్ అహంకారపూరిత రాజకీయాలు, మాఫియా బెదిరింపులే కారణంగా తెలుస్తోందన్నారు. స్థానిక మంత్రి శ్రీహరి, ఆయన అనుచరుల వేధింపులు తట్టుకోలేకే భాజపా అభ్యర్థి బలవన్మరణానికి పాల్పడినట్లు

ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. అధికార మత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోంది. అహంకారపూరిత రాజకీయ నాయకుడి వేధింపులకు నిండు ప్రాణం బలైంది. ఈ ఘటనకు కారణమైన మంత్రి శ్రీహరిని తక్షణమే అరెస్ట్ చేయాలి. ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలి. ఈ ఘటనపై ప్రభుత్వం నిష్పక్షపాత విచారణ జరపాలి. లేనిపక్షంలో భాజపా కార్యకర్తల ఆగ్రహ జ్వాలలకు గురికాక తప్పదు. దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదు. మహదేవప్ప కుటుంబానికి న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం చేస్తుంది‘ అని రామచందర్‌రావు అన్నారు.మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో ఆరో వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున బిజెపి అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంగళవారం తెల్లవారు జామున నారాయణపేట జిల్లా మక్తల్‌లో జరిగింది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల మేరకు . మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఎస్టీలకు రిజర్వు కావడంతో ప్రధాన పార్టీలు ముగ్గురు సొంత అన్నదమ్ములనే రంగంలోకి దించాయి. ఇందులో భారతీయ జనతా పార్టీ నుండి మహదేవ్ (43), కాంగ్రెస్ నుంచి అతడి అన్న పోటీలో ఉండగా.. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వారి తమ్ముడు నామినేషన్ ఉపసంహరణ రోజున పోటీ నుంచి తప్పుకున్నాడు. పోటీలో ఉన్న ఇద్దరు అన్నదమ్ములు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అయితే, నిన్నటి నుంచి డబ్బు, మద్యం పంపిణీ జరుగుతుండడంతో.. 6వ వార్డులోనూ పంపిణీ చేయాలని పార్టీ శ్రేణులు కోరినట్లుగా సమాచారం.



# లోక్‌సభ స్పీకర్ అంటే ఒక జడ్జి లా ఉండాలి

## ఓంబిర్లాపై అవిశ్వాసం విచారకరం

## కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

**విజయవాడ, ప్రభాత సూర్య.:** లోక్‌సభ స్పీకర్ అంటే ఒక జడ్జి లా ఉండాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. అన్ని పక్షాలను కలుపుకుని ముందుకు వెళ్లే వారు స్పీకర్.. అని, అయితే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం రావడం విచారకరం అన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దౌర్భాగ్యం.. నిన్న బెయిల్ కోసం వెళ్ళిన రాజ్ కేసిరెడ్డి ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర విభజన జరిగాక రాష్ట్ర దుస్థితిని సూచిస్తుందని పేర్కొన్నారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా.. చంద్రబాబు తల్లిని ఉద్దేశించి తిట్టడం జగన్ ఖండించకపోయిన, నేను తీవ్రంగా ఖండిస్తున్నాన ని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది.. ఫుల్ మెస్ ఛార్జీలు, స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ లు రాక ఇబ్బందులు పడుతున్నారు అని చింత మోహన్ వెల్లడించారు. అయితే, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి పేరుతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు అందించిన సౌకర్యాలను ఈ ప్రభుత్వం నిలిపేసిందని మాజీ కేంద్రమంత్రి చింత మోహన్ పేర్కొన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే విధానాలు అవలంభిస్తుంది.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ లు తిరిగి ప్రారంభించాలని డిమాడ్ చేశారు. 2029లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్యార్థులకు సంబంధించి రావాల్సిన అన్నీ ముఖ్యమంత్రితో నేను సంతకం చేయిస్తాను అని తెలియజేశారు.

# గోషామహల్‌లో భారీగా నగదు పట్టివేత

## అనుమానాస్పదంగాఉ ఉన్న ముగ్గురి అరెస్ట్

**హైదరాబాద్, ప్రభాత సూర్య.:** గోషామహల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు భారీ మొత్తంలో నగదు పట్టుకున్నారు. సోమవారం సాయంత్రం గోషామహల్ గ్యాన్‌బాగ్ కాలనీలోని గోకుల్ గోల్డ్ ఎలక్ట్రిక్ ఐటమ్స్ షాప్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా సంచులతో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వీరిని ఆపి పరిశీలించగా.. సంచుల్లో భారీగా డబ్బు ఉన్నట్లు బయటపడింది.తనిఖీలో మూడు సంచుల్లో భారీ మొత్తంలో నగదు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం నగదు విలువ రూ.76,87,650గా నిర్ధారణైంది. నగదు తరలింపు తీరు అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. అనుమానితులను జ్యోతిరామ్, గణపతి రామ్, మహేందర్‌లుగా పోలీసులు గుర్తించారు. ముగ్గురినీ గోషామహల్ పోలీస్‌స్టేషన్ కు తరలించి నగదుపై విచారణ చేపట్టారు. విచారణ సమయంలో అనుమానితులు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పాటు నగదుకు సంబంధించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాలను సమర్పించలేక పోయారు. దీంతో నగదును పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనపై గోషామహల్ ఇన్‌స్పెక్టర్ స్పందిస్తూ.. స్వాధీనం చేసుకున్న నగదును ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. అక్రమ నగదు తరలింపులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# వ్యభిచారం, మానవ అక్రమరవాణ కేసు

## అమెరికాలో పట్టుబడ్డ ఎనిమిది మంది

## అందులో వరంగల్‌కు చెందిన సుహృత్ రెడ్డి

**హైదరాబాద్, ప్రభాత సూర్య.:** అమెరికాలో జార్జియా రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తెలుగు వ్యక్తి చాడ సుహృత్ రెడ్డి కూడా ఉండటం గమనార్హం. అట్లాంటా శివారు ప్రాంతాలైన శాండీ స్ప్రింగ్స్, డన్వుడీ పోలీసులు సంయుక్తంగా అండర్ కవర్ ఆపరేషన్ ఆపరేషన్ నిర్వహించిన వీరిని పట్టుకున్నారు. మానవ అక్రమ రవాణా, వ్యభిచార ముఠాలపై మానవ అక్రమ రవాణా లక్ష్యంగా జనవరి 29, 30వ తేదీల్లో ఆపరేషన్ శాండీ స్ప్రింగ్స్ గార్డియన్ పేరుతో అమెరికాలో పోలీసులు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. అట్లాంటాలోని పవర్స్ ఫెర్రీ రోడ్డు సమీపంలోని హోటళ్లలో ఈ సోదాలు నిర్వహించారు. అక్రమంగా లైంగిక కార్యకలాపాలకు పాల్పడటం, వ్యభిచారం కోసం సంప్రదించడం వంటి నేరాలు కింద 8 మందిని పట్టుకున్నారు. వీరిపై సొలిసిటేషన్ ఫర్ ఇల్లిసెట్ సెక్సువల్ యాక్ట్ కింద వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు. కాగా, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలుగువారు ఇలాంటి నేరాల్లో పట్టుబడటం ఇప్పుడు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అరెస్టయిన చాడ సుహృత్ రెడ్డిది తెలంగాణలోని వరంగల్‌గా తెలుస్తోంది. 2020లో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన అతను ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. 2022లో అమెరికాలోని అరిజోనా స్టేట్ ఆఫ్ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై ఎంఎస్ పూర్తి చేసినట్లు సమాచారం. వ్యభిచారం కింద అతనిపై కేసు నమోదైంది. ఈ కేసు రుజువైతే ఏడాది పాటు జైలుశిక్షతో పాటు రూ.90 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

**తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం.**



# ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !

ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్దోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి. ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు

లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరైన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది. కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరోకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

# అంతకంతకు పెరుగుతున్న గ్యాప్

**తెలంగాణ రాష్ట్రంలో ఒక విచిత్రమైన రాజకీయ పరిస్థితి నెలకొంది. వాస్తవానికి అధికారపక్షం వర్సెస్ ప్రతిపక్షం అన్నట్టుగా రాజకీయాలు సాగుతాయి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో స్వపక్షంలోనే విపక్షం ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దీనికి తోడు నేతలు ఎవరికి వారుగా మీడియాకు లీకులు ఇస్తున్న నేపథ్యంలో.. ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలపాటు అధికారంలో భారత రాష్ట్ర సమితి ఉంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.**

సహజంగానే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా ఉంటుంది. అందువల్ల నేతలు ఎవరికి వారు అన్నట్టుగా మాట్లాడుతుంటారు. హై కమాండ్ కూడా ఈ తరహా నేతల విషయంలో చూసీచూడనట్టు వ్యవహరిస్తూ ఉంటుంది. చర్యలు తీసుకునే విషయంలో కాస్త వెనకా ముందు ఆలోచిస్తూ ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ అలా చేయడం వల్లే పరిస్థితి ఇప్పుడు ఇక్కడ దాకా వచ్చింది.రేవంత్ రెడ్డి మధ్య, మిగతా మంత్రుల మధ్య గ్యాప్ ఉందని ప్రచారం జరుగుతుంది. అంతకుముందు కొండ సురేఖ, ఇటీవల కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క.. వంటి మంత్రులతో రేవంత్ రెడ్డికి గ్యాప్ వచ్చిందని ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా గులాబీ పార్టీ మీడియా, సోషల్ మీడియా ఈ వ్యవహారాలను విపరీతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇవి ఎంతవరకు వెళ్లాయంటే.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా భట్టి పావులు కదుపుతున్నారనే ప్రచారం దాకా చేరుకున్నాయి. అయితే వీటిని ఖండించాల్సిన నేతలు వినోదం చూస్తుండడంతో.. ఇదంతా నిజమేనని చాలామంది వ్యాఖ్యానిస్తున్నారు.వాస్తవానికి ఇటీవల నైనీ కోల్ వ్యవహారం తెరపైకి వచ్చిన తర్వాత అందరి దృష్టి భట్టివిక్రమార్క మీద కేంద్రీకృతమైంది. దీనికి ప్రధాన కారణం ఆంధ్రజ్యోతి పత్రిక అధిపతి వేమూరి రాధాకృష్ణ రాసిన కొత్త పలుకు. రాధాకృష్ణ ఆ స్థాయిలో రాయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ప్రచారం జరుగుతోంది. దీనికి తోడు భట్టి విక్రమార్కతో కలిసి ఎన్టీవీ చైర్మన్ నరేంద్ర చౌదరి వ్యాపార సాగిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపించాయి. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి వల్ల జరుగుతున్నాయని గులాబీ పార్టీ మీడియా ఆరోపించడం మొదలుపెట్టింది. దీంతో తెరపైకి భట్టి రావాల్సి వచ్చింది. కాకపోతే ఆయన స్వీట్ వార్నింగ్ స్థాయిలో మాట్లాడుకుంటూ వెళ్లిపోయారు. వాస్తవానికి ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలు.. మీడియా రాస్తున్న కథనాలు ఘాటుగా ఉంటే.. వాటికి కాంగ్రెస్ నేతలు ఇస్తున్న బదులు మామూలుగా ఉంటున్నది. అందువల్లే జనాలలో, సమాజంలో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అయితే వీటిని ఖండించాల్సిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు మౌనాన్ని ఆశ్రయించడం అనేక అనుమానాలకు కారణమవుతోంది.ఇటీవల భట్టి మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రికి తనకు మధ్య సానుకూల వాతావరణం ఉంది అన్నట్టుగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిని వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి కూడా వివిధ వేదికలలో మంత్రులకు అనుకూలంగా మాట్లాడారు. తమ ప్రభుత్వంపై ఏవైనా వ్యతిరేక కథనాలు రాయాలి అనుకుంటే తన వివరణ తీసుకోవాలని ముఖ్యమంత్రి ఇటీవల వ్యాఖ్యానించడం కొసమెరుపు. ఏది ఏమైనప్పటికీ మంత్రులతో రేవంత్ రెడ్డికి గ్యాప్ ఉందని గులాబీ పార్టీ మీడియా, గులాబీ నాయకులు అంటుంటే.. అదంతా ఉట్టి ప్రచారమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టి పారేస్తున్నారు. కానీ ఈ గ్యాప్ లో మిగతా వారికి కావాల్సిన వినోదం.. అంతకుమించి అనే స్థాయిలో మసాలా లభిస్తోంది.



**సీక్రెట్ కాదు.. అఫషియల్**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో మంత్రుల భేటీపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. లోక్ భవన్ నుంచి అందరి ముందే తామంతా ఒకే కారులో వెళ్లామని, అలా బహిరంగంగా వెళ్లినప్పుడు అది రహస్య భేటీ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల భేటీకి రాజకీయ రంగులు పులుముతూ విష ప్రచారం చేయడం సరికాదని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పార్టీ వ్యూహాలపై చర్చించడమే ఈ భేటీ ప్రధాన ఉద్దేశమని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత అని, దీనిపై చర్చించుకోవడాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే ప్రభుత్వంపై అసత్య ప్రచారాలకు ఒడిగడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలనలో సమన్వయం కోసమే తాము సమావేశమయ్యామని, క్యాబినెట్ అనేది ఒక యూనిట్ లాంటిదని మంత్రి వివరించారు. పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం జరగకుండా చూడటం సీనియర్ మంత్రులుగా తమ బాధ్యత అని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క నివాసంలో జరిగిన చర్చలన్నీ కేవలం ప్రభుత్వం మరియు పార్టీ సమష్టి బాధ్యతలో భాగమేనని, ఇందులో దాపరికాలు ఏమీ లేవని ఆయన తేల్చి చెప్పారు.నిర్మాణాత్మకమైన విమర్శలను తాము ఎప్పుడూ స్వాగతిస్తామని, అయితే కేవలం ఊహాజనిత కథనాలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని శ్రీధర్ బాబు హెచ్చరించారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని అడ్డుకోకుండా, ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# విచారణలో కాలయాపనలు దేనికోసం ?

ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు , పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల తో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఎపిలో టిడిపి, వైసిపి, తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటట్టం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బిఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. విచారణల తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బిఆర్ఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలను రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలను తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ నీచయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడింది. కెటిఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా ఇటీవల ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విసయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావును కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ది పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కనసాగిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వీలైనంత త్వరగా ముగించడం, దోషులను శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకొనే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలాకాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతీగతీ లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆర్ఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు. అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాలలో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి వ్యూహాలు పదునెక్కుతాయి. ఇక సింగరేణిపై అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్‌కు ద్వారాలు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది. ఓవర్ బర్డెన్ పనులకు 'సైట్ విజిట్' నిబంధనను ముందుగా తెచ్చి, ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్‌లో ఏకంగా బొగ్గు ఉత్పత్తి ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు భట్టి తదితరలుఉ రంగంలోకి దిగారని అంటున్నారు. సింగరేణి చేతిలో ఉండాల్సిన ఈ గనిని 25 ఏండ్ల పాటు ప్రైవేట్ కంపెనీల చేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అంటే పేరు మాత్రమే సింగరేణిది, గనిపై పూర్తి అధికారాలు ప్రైవేట్ సంస్థకే ఉంటాయని అర్థం చేసుకోవాలి.



# అతన్ని పడేయాలని ట్రై చేశాను.. కానీ...,: కంగనా రనౌత్





ధురంధర్ సినిమా ఓటీటీలోకి రావడంతో మరోసారి ట్రెండ్ అవుతోంది. అందులో నటించిన అక్షయ్ ఖన్నా మళ్లీ వైరల్ అవుతున్నాడు. ఈ సందర్భంగా అక్షయ్ ఖన్నాపై బాలీవుడ్ నటి కంగనా రనౌత్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఓ వీడియో క్లిప్ అందర్నీ ఎట్రాక్ట్ చేస్తోంది. హీరోయిన్‌గా బాలీవుడ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగిన కంగనా.. బీజేపీలో చేరి హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి ఎంపీగా గెలిచిన విషయం తెలిసిందే. ధురంధర్' (ఇష్త్రబతీఘఅస్త్రుఘతీ)సినిమా చూసిన వారందరూ సోషల్‌మీడియాలో అతనిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ క్రమంలో కంగనా రనౌత్ పాత ఇంటర్వ్యూ క్లిప్ ఇప్పుడు వైరల్ అవుతుంది. ఈ క్లిప్ 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమానికి సంబంధించింది కావడం విశేషం. 2010లో విడుదలైన నో ప్రాబ్లమ్ మూవీ ప్రమోషన్ సమయంలో ఈ కార్యక్రమం జరిగింది. అందులో అనిల్ కపూర్, సంజయ్ దత్‌లతో పాటు అక్షయ్, కంగనా కూడా కలిసి నటించారు. ఈ వీడియోలో కరణ్ జోహార్ మాట్లాడుతూ ఎవరితోనైనా సరసాలాడటానికి ప్రయత్నించారా అని కంగనాను అడగడంతో ఆమె ఏమాత్రం సంకోచించకుండా.., "అవును అంటూ అక్షయ్ ఖన్నా పేరును చెప్పారు. 'నేను మొదట అక్షయ్‌తో మాట్లాడ్డానికి ప్రయత్నించాను. ఆ తర్వాత అతడ్ని నిజంగానే పడేయాలని ట్రై చేశాను. కానీ అతడు ఎప్పుడూ నాతో మాట్లాడలేదు. నాతోనే కాదు, అతడు ఎవరితోనూ పెద్దగా మాట్లాడడు.' స్వయంగా కంగనా రనౌత్ ఆ షోలో అక్షయ్ ఖన్నా గురించి చెప్పిన ఈ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ధురంధర్ సినిమాలో అక్షయ్ ఖన్నా పోషించిన రెహ్మాన్ డెకాయిత్ పాత్ర సూపర్ హిట్టయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాతో రణ్‌బీర్ సింగకు ఎంత పేరొచ్చిందో, అక్షయ్ ఖన్నాకు కూడా అంతే పేరొచ్చింది. ఈ సినిమా పార్ట్-2 మార్చి 19న రిలీజ్ అవుతోంది.






# మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.

# పూజా హెగ్దేకే సవాల్ విసిరిన బుడతడు..

సోషల్ మీడియాలో ఎప్పుడు ఏ వీడియో వైరల్ అవుతుందో చెప్పలేని. అయితే తాజాగా బుట్టబొమ్మ పూజా హెగ్దే నటించిన 'మౌనికా' (కూలీ సినిమాలోని పాట) సాంగ్‌కు ఒక చిన్నారి వేసిన స్టెప్పులు ఇప్పుడు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. రీసెంట్‌గా తమిళనాడులో జరిగిన ఒక ఈవెంట్‌కి పూజా హెగ్దే ముఖ్య అతిథిగా రాగా.. ఈ వేడుకలో వేదికపై వచ్చి పూజా హెగ్దేను మౌనిక డ్యాన్స్ చేయమని అభిమానులు కోరతారు. అయితే పూజా మౌనికా పాటకు డ్యాన్స్ చేస్తుండగా.. అదే వేదికపై ఒక బుడతడు పూజాకి షాక్ ఇస్తూ.. సూపర్ స్టెప్పులతో అదరగొట్టాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.





# లగ్జరీ ఫ్లాట్ కొన్న కుర్ర హీరో.. ఇంటి ధర రూ.30 కోట్లా?



'హోంబౌండ్' సినిమా హీరో ఇషాన్ ఖట్టర్ కొత్త ఇల్లు కొన్నాడు. ముంబైలోని పాలి హిల్ ప్రాంతంలో లగ్జరీ ఫ్లాట్ కొనుగోలు చేశాడు. నవరోజ్ అపార్ట్‌మెంట్‌లోని 14వ నెంబర్ ఫ్లాట్‌ను తన సొంతం చేసుకున్నాడు. దీని విలువ రూ.29.37 కోట్లు అని తెలుస్తోంది. రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ కింద అదనంగా రూ.1.76 కోట్లు ఖర్చు చేశాడని సమాచారం. ఇషాన్ ఖట్టర్ చిన్న వయసులోనే ఇల్లు సొంతం చేసుకోవడంపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అతడి తల్లిదండ్రులు నీలిమ అజీమ్- రాజేశ్ ఖట్టర్ ఇద్దరూ కూడా యాక్టర్సే కావడం విశేషం! ఇషాన్ ఖట్టర్.. గతంలో కొన్ని సినిమాలకు సహాయ దర్శకుడిగానూ పని చేశాడు. బియాండ్ ద క్లౌడ్స్, ధడక్, ఖాలీ పీలి ఫోన్ బూత్, పిప్పా వంటి పలు హిందీ సినిమాలు నటించాడు. గతేడాది రిలీజైన హోంబౌండ్ సినిమా అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో సత్తా చాటింది. అంతేకాదు ఆస్కార్ రేసులో అడుగుపెట్టి అంచనాలు పెంచేసింది. బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిలిం కేటగిరీలో భారత్ నుంచి హోంబౌండ్ మూవీ అధికారికంగా ఎంపికైంది. ఈ విభాగంలో మొత్తం 15 సినిమాలను షార్ట్ లిస్ట్ చేయగా అందులో స్థానం సంపాదించుకుంది. జనవరి 22న మరోసారి షార్ట్ లిస్ట్ చేసినప్పుడు మాత్రం హోంబౌండ్ ఆ జాబితాలో చోటు దక్కించుకోలేకపోయింది. దీంతో ఆస్కార్ నుంచి నిరాశగా వెనుదిరిగింది.

# ఫ్యాన్స్ ప్రేమ కొన్ని సార్లు ఇబ్బందిగా మారుతుంది ..



సినీ నటులకు ఉండే అభిమానుల ప్రేమ, అభిమానంతో చేసే పనులు ఎంత ప్రత్యేకమో తెలిసిందే. కొందరు తమ అభిమాన హీరోల కోసం గుడులు కడితే, మరికొందరు అన్నదానాలు, రక్తదానాలు చేస్తూ తమ అభిమానం చాటుకుంటుంటారు. అయితే అదే అభిమానం కొన్ని సందర్భాల్లో మితిమీరితే సెలబ్రిటీలకు ఇబ్బందులు కూడా కలుగుతాయని యాక్షన్ కింగ్ అర్జున్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తనకు ఎదురైన ఓ సంఘటనను గుర్తుచేసుకుంటూ అర్జున్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గతంలో నెల్లూరులో ఒకసారి హోటల్ నుంచి కారులోకి వెళ్లే సమయంలో భారీ సంఖ్యలో అభిమానులు గుమిగూడారని తెలిపారు. తనతో సెక్యూరిటీ ఉన్నప్పటికీ, అభిమానులు ఉత్సాహంలో వారిని పక్కకు తోసేసి తన దగ్గరకు వచ్చారని చెప్పారు. ఆ తొందరలో తాను చాలా కష్టపడి కారులోకి ఎక్కి వెళ్లిపోయానని, తాను వెళ్లిన తర్వాతే సెక్యూరిటీ సిబ్బంది అక్కడికి చేరుకున్నారని వివరించారు. అభిమానులు ప్రేమతోనే వస్తారని తెలుసు కానీ, ఆ ప్రేమ కొన్ని సార్లు ఇబ్బంది కలిగిస్తుందని అర్జున్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అర్జున్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న "సీతా పయనం" సినిమా ప్రమోషన్స్‌లో ఆయన బిజీగా ఉన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.